నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం | డిసెంబర్ 18, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ మండల కార్యదర్శిగా వేణుగోపాల్ నియామకం



నవతెలంగాణ-నెక్కొండ

కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల కార్యదర్శిగా మండలంలోని రెడ్లవాడకు చెందిన గడిదాసు వేణుగోపాల్ నియమితులయ్యారు. నెక్కొండ మండల పార్టీ కార్యదర్శిగా నియామక పత్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వేణుగోపాల్‌కు ఆదివారం అందించి అభినందించారు. మండల కార్యదర్శిగా నియమితులైన వేణుగోపాల్‌ను పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య, ఆవుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వీరభద్రయ్య తదితరులు అభినందించారు. తన నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మండల, జిల్లా పార్టీ నేతలకు వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్ జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో ఆదివారం 1999-2000 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా వారు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనం తరం వారు మాట్లాడుతూ ఎక్కడెక్కడో స్థిరపడి వత్తి రీత్యా ఉద్యోగాలు, తదితర పనులలో నిమగ్నమై ఉన్నప్పటికీ ఇలా ఒకరోజు కేటాయించి అందరినీ కలుసుకోవడం ఎంతో అమితానందంగా ఉందని తెలిపారు. అలాగే చిన్ననాటి మిత్రులతో ఒకరి నొకరు ఆత్మీయంగా కలుసుకుని నాటి స్మృతులను తీపి జ్ఞాపకాలుగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి నరసింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు రాములు, మనోహర్, రాములుతో పాటు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



పంట కోత ప్రయోగం పద్ధతులతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-నర్సంపేట

పంట కోత ప్రయోగ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని రాష్ట్ర అర్థ గణాంక శాఖ సంచాలకులు, హైదరాబాద్ జి.దయానందం అన్నారు. ఆదివారం మండలంలోని లక్నెపల్లిలో ఉల్లేరావు రాజయ్య అనే రైతుకు చెందిన పొలంలో 2023-24 సంవత్సరం వానాకాలం సీజన్ లో పంట కోత ప్రయోగ క్షేత్ర స్థాయి సందర్శన చేశారు. ఈసందర్భంగా దయానంద్ మాట్లాడుతూ ఈ ప్రయోగంలో భాగంగా ఎకరానికి 24 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. పంటల దిగుబడి, వినియోగం, పంట పండించడానికి అయిన ఖర్చుల వివరాలను సేకరించారు. రైతులు పంట కోత ప్రయోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడి, అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. . ఈకార్యక్రమములో అర్థ గణాంక సహాయ సంచాలకులు వెంకట రమణ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.జీవరత్నం, ఉప గణాంక అధికారులు సి.ప్రభాకర్, ఎం .వెంకట్రావు, మండల ప్రణాళిక గణాంక అధికారి పి.లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కే.నవీన్, రైతులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా నష్ట పోయిన ఆటో కార్మిక కుటుంబాలను తక్షణమే స్పందించి న్యాయం చేయాలని మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు గుర్రం భిక్షపతి , ముఖ్య సలహాదారుడు బండారి సత్యం లు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు, వైనాలా రాజేష్, క్యాషియర్ కందిక శేఖర్, కార్యదర్శి, జంగిలి సదయ్య, సలహాదారులు, బండారి సత్యం, వంగపల్ల రాజు, సభ్యులు, దుండి రంజిత్, గాండ్ల రాజేందర్, సింగిరెడ్డి అనిల్, సంపత్, భిక్షపతి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం దేశాయిపేటలోని సీకేఎం కళాశాల మైదానంలో మానవ హక్కుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి మానవ హక్కుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ మానవ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హక్కుల అవగాహనకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులను కార్పొరేటర్ సురేష్ జోషి అభినందించారు. ఈకార్యక్రమంలో స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ డాక్టర్ పాలడుగుల సురేందర్, సేవ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్, యూత్ ఆఫ్ యూనిటీ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు జన్ను మధుకర్, మంద సురేష్, పోలేపాక ఉదయ్, జన్ను ప్రణయ్, సునీల్, మధు, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైకి ఘన సన్మానం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి.శ్రీనివాస్ ను ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుండే కుమార్ స్వామి, జోరు వీరయ్య, పాత ముగ్దుమ్ పురం మాజీ ఉపసర్పంచ్ ననుమాస కరుణాకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-ఐనవోలు

వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని ప్రజాకాలం రిపోర్టర్ తాటికాయల రమేష్ తల్లీ తాటికాయల ప్రమీల, ఒంటి మామిడిపల్లిలో గోనె మధు అకాల మర ణానికి చింతిస్తూ నివాళులర్పించి మృతుల కుటుంబాలను పరా మ ర్శించారు.

ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్, జిల్లా సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తూరి సునీల్, మైనార్టీ నాయకులు మహ మ్మద్ రహీమ్ పాషా, మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధు చంద్ర, మండల ఎస్సీ అధ్యక్షులు యాకర సాంబయ్య, ఐనవోలు గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేలా భాస్కర్, మండల నాయకులు అనుముల రవి, తదిరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా కొండా సురేఖ బాధ్యతలు చేపట్టారు. సచివాలయం నాలుగో అంతస్తులో ఉన్న కార్యాలయంలో కుటుంబసభ్యులతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ, అటవీ, కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమానికి హాజరై మంత్రిని అభినందిచారు. అనంతరం అటవీశాఖ కార్యక్రలాపాలపై తొలి సమీక్షా సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పథకాలు, పనులపై అటవీ సంరక్షణ అధికారి ఆర్ఎం.డోబ్రియల్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వన్యప్రాణుల దాడుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఇచ్చే ఎక్స్ గ్రేషియా పెంపుపై మంత్రి కొండా సురేఖ తొలి సంతకం చేశారు. ప్రస్తుతం రూ.ఐదులక్షలుగా ఉన్న పరిహారం రూ.పది లక్షలకు ప్రభుత్వం పెంచనుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు త్వరలో వెలువడుతాయి. వివిధ కార్యక్రమాలు, ఉత్సవాలకు ఏనుగులను ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకునేందుకు వీలుగా అనుమతిని ఇస్తూ మరో ఫైల్‌పై కూడా మంత్రి సంతకం చేశారు. తెలంగాణకు హరితహారం ద్వారా ఇప్పటిదాకా జరిగిన పచ్చదనం పెంపు, వచ్చే ఏడాది లక్ష్యాలపై మంత్రి ఆరా తీశారు. కంపా నిధుల సాధన, ఈ పథకం ద్వారా చేపట్టిన పనులను మంత్రి కొండా సురేఖ అడిగి తెలుసుకున్నారు. అటవీ, దేవాదా య శాఖలో ప్రస్తుత సిబ్బంది, కొత్తగా నియామకాలకు ఉన్న అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. తాను నిత్యం అందుబాటులో ఉంటానని, తన పరిధిలోని శాఖల సిబ్బంది, అధికారులు నిజాయితీగా పనిచేయాలని, జట్టుగా పనిచేసి లక్ష్యాలు సాధిద్దామని, పర్యావరణ రక్షణ, పచ్చదనం పెంపుపై అందరూ కార్యసాధకులుగా పనిచేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. త్వరలోనే శాఖల వారీ గా పూర్తి స్థాయి సమీక్షా సమావేశాలు చేపడుతామని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారు చేసిన పోస్టర్లను ఈసందర్భంగా మంత్రి ఆవిష్కరించారు. బీసీ సంక్షేమం, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు, రాజకీయ ప్రముఖులు, నియోజక వర్గ నాయకులు, అటవీ, దేవాదాయ, కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులు, సిబ్బంది కార్య క్రమానికి హాజరై మంత్రిని అభినందించారు.

ఆటో కార్మికుల పొట్ట కొట్టొద్దు..

ఉపాధికి రూ.15వేలు ఇవ్వాలి.. ఆటో కార్మికుల ర్యాలీ



నవతెలంగాణ-నర్సంపేట

మహాలక్ష్మి పథకం పేరిట ఆటో కార్మికుల పొట్టలు కొట్టొద్దని.. ఉపాధికి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆటో కార్మికుల ర్యాలీ ద్వారా ఆదివారం పట్టణంలో నవతెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి వరంగల్ రోడ్ కూడలి వరకు మెయిన్ రోడ్ పై ఆటోలతో ప్రదర్శనతో రాస్తారోకో చేపట్టారు. మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని వారి కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని మహాలక్ష్మి పథకానికి ఆటో కార్మికులు వ్యతిరేకం కాదని అదే సమయంలో ఆటోల మీదనే జీవనాధారం కొనసాగిస్తున్న డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రతి ఆటో కార్మికునికి నెలకు రూ.15000 భృతి ఇవ్వాలని, ఆటో కార్మికుల పిల్లలకు పాఠశాలలో ఉచిత విద్య అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్ణయం తీసుకోకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి గణేష్, పిండం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పెండ్యాల నర్సయ్య అంజేపెల్లి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పూజారి బాబు, శుభోదను సత్యం, వెంకన్న నియోజకవర్గంలోని 20 అడ్డాల అధ్యక్షులు కర్ణాకర్, సాయి సుధాకర్, రమేష్, శ్రీకాంత్, శ్రావణ్ ,యాకయ్య , శ్రీను, ఏకాంబరం, రామకృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అవసాన దశలో అండగా.. పాలియేటివ్ కేర్..







ప్రత్యేక వాహనం ద్వారా సేవలు

దీర్ఘ కాలిక వ్యాధులతో భాదపడుతూ ఉన్న వ్యాధి గ్రస్తులకు సేవలను అందించేందుకు ఒక వాహనాన్ని (ఆలన) నిత్యం రోడ్లపై ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందించేందుకు చెక్కర్లు కొడుతూనే ఉంటుంది. రోగిని తీసుకొని రాలేని పరిస్థితి ఉంటే హోం కేర్ టీం ఇంటికి వెళ్లి వైద్యం అందిస్తారు. దీనికోసం వాహనంలో ఒక వైద్యుడు, ఒక ఫిజియోథేరపిస్టు, ఒక స్టాప్ నర్స్ లు సేవలను అందిస్తారు. రోగి పరిస్థితిని బట్టి వారానికి ఒకసారి లేక రెండుసార్లు వారి ఇంటికి వెళ్లి అవసరమైనంత సమయాన్ని వెచ్చించి వైద్య సేవలు అందిస్తారు. తగు సూచనలు అందించి రోగికి కావాల్సిన ఔషధాలను అందజేస్తూ బాధను తగ్గించే ప్రయత్నం చేస్తారు.

దీర్ఘకాలిక చివరిదశ రోగుల పాలిట వరం

అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలు

నవతెలంగాణ-మట్టెవాడ


అవసాన దశలో ఏబాధ లేకుండా ప్రశాంతంగా నిష్క్రమించాలనేది ప్రతి మనిషి జీవిత ఆశయం కాని చావు పుట్టుకల మధ్యలో పుట్టుకొస్తున్న వ్యాధులు మరణానికి ముందే నరకాన్ని చూపెడుతూ మనిషి జీవితంతో ఆడుకుంటున్నాయి. రోగం కలిగించే నొప్పి బాధ కంటే సమాజంలో చీత్కరింపులు, పట్టించుకోకుండా రోగిని మరింత కుంగుబాటుకు గురిచేస్తుంది.దీర్ఘ కాలిక వ్యాధితో పాటు, మానసికంగా అన్ని బాధలను దూరం చేసేందుకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పాలియేటివ్ కేర్ కేంద్రాలు దీర్ఘకాలిక రోగుల పాలిట వర ప్రధానిగా నిలుస్తున్నాయి. ఇదే కోవలోకి హన్మకొండలో ఏర్పాటు చేసిన పాలియేటివ్ కేర్ కేంద్రం నిలుస్తుంది దీర్ఘకాలిక రోగులకు వైద్య చికిత్సలతో అద్భుత ఫలితాలను అందిస్తూ చివర దశలో ఉన్న రోగుల పాలిట వరప్రధానిగా నిలుస్తూ వారి ముఖంలో చిరునవ్వులను పూయిస్తుంది. అసలు ఈపాలియేటివ్ కేర్‌లో అందుతున్న సేవలు ఎలాంటివి.. ? ఆసేవలు చివరి దశ రోగులకు ఏరకంగా ఉపయోగకరంగా ఉంటాయి అనే దాని పై సవివరంగా తెలియచేయడం కోసమే ఈ ప్రత్యేక కథనం..

స్వాలంబన వైద్యమే పాలియేటివ్ కేర్..

దీర్ఘకాలిక రోగాలైన క్యాన్సర్ లాంటి ప్రాణంతక మైన వ్యాధికి అందించే కీమోతెరపీ చికిత్స ద్వారా రోగి శరీరం నొప్పుల మయమవుతుంది. మరణం అనేది తప్పదని తెలిసినప్పటికీ ఈచికిత్సతో రోగి మరింత మానసికంగా శరీరకంగా దెబ్బ తింటాడు. అలాగే బోధకాలు, పక్షవాతం లాంటి దీర్ఘకాలిక రోగుల కోసం స్వాలంబన వైద్యం చక్కటి ఫలితాలను ఇస్తుంది రోగికి అత్యుత్తమైన వైద్య పరికరాలతో చికిత్సను అందించడమే కాకుండా మానసికంగా, శరీరకంగా ధృఢంగా ఉండేలా నిష్టాన్నిత వైద్యులు వైద్యాన్ని అందిస్తారు. ఆవసాన దశలో ఉన్న రోగుల కోసమే పాలియేటివ్ కేర్ ఏర్పాటు చేసారు. కాబట్టి ఇక్కడ మెడికల్ కేర్ అందించడంతో పాటు రోగులకు మానసిక, సాంఘిక, ఆధ్యాత్మిక పరమైన అలంబన అందిస్తూ రోగులకు ఆహ్లాదాన్ని పంచేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతారు. అందులో భాగంగా సినిమాల ప్రదర్శన, పుట్టినరోజులు వేడుకలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సంబంధించించిన స్క్రీనింగ్ వీడియోలను ద్వారా కౌన్సిలింగ్ ఇస్తూ వ్యాధిగ్రస్తులకు మానసికంగా ధృఢంగా తయారు చేస్తారు. చివరి నిమిషం నొప్పిని తగ్గించి భాద తెలియకుండా తగ్గించి ఉంచేందుకు ప్రయత్నం చేయడమే పాలియేటి కేర్ లక్ష్యం.

రోగుల ముఖంలో చిరునవ్వుల కోసమే పాలియేటివ్ కేర్

హన్మకొండ జిల్లా వైద్య అధికారి డాక్టర్ సాంబశివరావు



చివర దశలో ఉన్న రోగుల ముఖంలో చిరునవ్వులు అందించడం కోసం హన్మకొండ జిల్లాలోని పాలియేటివ్ కేర్ కేంద్రాన్ని 2018 అక్టోబర్ 29 లో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పడం జరిగింది. తీవ్ర వ్యాధులతో చావు బతుకుల మధ్య ఉన్న నిరుపేద రోగుల పట్ల సమాజం నిర్దయగానే ప్రవర్తిస్తుంది. ఈపరిస్థితిని గమనించే ఈప్రత్యేకమైన సేవలను అందించడం జరుగుతుంది. పాలియేటివ్ కేర్ నిర్వహణలో ఎన్ని వ్యయ ప్రయాసాలు ఉన్న రోగుల ముఖంలో కనిపించే చిరునవ్వులు మమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. ప్రభుత్వం దాతల సహకారంతో అత్యాధునిక పరికరాలతో సేవలకై వార్డులలో ఫిజియోథెరపి పరికరాలు అమర్చడం జరిగింది. ఈ సేవలను ఎంజీఎం హాస్పిటల్ నందు ఏర్పాటు చేశాం. పక్షవాతానికి గురైన వ్యాధిగ్రస్తుల కొరకు వార్డులలో మెట్లు అమర్చినాం. నడక కోసం ప్లాట్ ఫాం మజిల్ స్ట్రెంథెనింగ్, కండరాల నొప్పులకు ఫోల్డర్ వీల్స్, సైక్లింగ్, ఫిజియోథెరపి అల్ట్రాసౌండ్ మిషన్, ట్రాక్షన్, నరాల బలహీనత, చేతుల పైకి ఎత్తని వారికి టిఫ్ ఫింగ్, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరిచేందుకు స్పైరోమీటర్ వంటి పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సేవలు అవసరమైన వారు 6304214149 నెంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు. గత ఆగస్టులో అలాన వాహనం ద్వారా దీర్ఘకాలిక రోగులు సుమారుగా 200 మందికి మెరుగైన వైద్య సేవలు అందించాం. ఇక ముందు కూడా అందిస్తాం. మానసికంగా కుంగిపోయిన రోగుల కొరకు, జ్ఞాపక శక్తి సమస్యలు, మానసిక ఒత్తిడి, కుంగుబాటుతనం, వ్యసనాలకు బానిసైన వారు, పరీక్షలలో ఓటమి భయం, ప్రేమ విఫలం, ఆత్మ హత్య భావన, ఒంటరితనము ఇతర మానసిక పరమైన సమస్యల కొరకు టెలీమానస్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ ద్వారా మానసిక వైద్యుల సలహాలను పొందవచ్చు .



నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ దుర్గేశ్వర ఆలయం వీధి ఎస్ఎస్ నివాసి గంప మోహన్ (80) అదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా కుమారుడు పవన్‌కుమార్, కుటుంబ సభ్యులు భార్య కస్తూరి, కూతుళ్లు శ్రీలత, సునీత మనవమండ్లు మనాల్, శశాంక్‌ల సహకారంతో సమాజహితం కోరి నేత్ర దానం చేయుటకు ముందుకు రాగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరి నిపుణులు ఏ.లక్ష్మణ్ ద్వారా దాత నుండి నేత్రలను స్వీకరించినారు. నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపునిచ్చి త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వారు నేత్రదాన సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలి యజేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లా డుతూ మరణానంతరం ఎనిమిది గంటల లోపు నేత్రదానం చేస్తే ఇద్దరు అంధులకు చూపునిచ్చిన వారవుతారన్నారు. సలహాదారు డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నివారణకు అందరం తోడ్పడుదాం. మరణా నంతరం నేత్ర దానం చేసి జీవితాన్ని సార్థకత చేసుకొని సామాజిక బాధ్యత నెరవేర్చుకుందామన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారు డాక్టర్ రాజేంద్రప్రసాద్ బంధుమిత్రులు, లక్ష్మీనారాయణ, భిక్షపతి వాసవి క్లబ్ సెక్రటరీ, వీరన్న భిక్షపతి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వాటర్‌మెన్‌గా తిరిగి నియమించాలి



నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని నందనం గ్రామంలో గుండె కుమారస్వామి అనే వ్యక్తి గత 15 సంవత్సరాలుగా వాటర్ మెన్‌గా గ్రామపంచాయతీకి సేవలందిస్తున్నారు. ఆవ్యక్తిని కాదని సర్పంచ్ యాకర మంజుల యాదగిరి వారి సమీప బంధువైన యకరా ఏలియాకి వాటర్ మెన్ గా నియమించారు. వాటర్‌మెన్ గా ఉన్న గుండె కుమార్‌స్వామిని గ్రామంలోని మురికి కుంటలు, చెత్తాచెదారం ఏరే పనిని గత నాలుగు నెలల నుండి చేయిస్తూ వస్తున్నారు. అప్పుడున్న ప్రభుత్వ పెద్దల ఆగడాలను అడ్డుకోలేక సర్పంచ్, పాలకవర్గం సభ్యులు చేయిస్తున్న పని ఇష్టం లేకపోయినా ఎదిరించి నిలబడలేనని భయంతో భయాన్ని గుప్పిట్లో పెట్టుకొని మురికి కాలువలు ఎత్తిపోస్తున్న గుండె కుమారస్వామిని ప్రభుత్వ ఉన్నతాధికారులు గుర్తించి గతంలో చేసిన వాటర్ మెన్‌గా తిరిగి నియమించాలని లేనిపక్షంలో స్థానిక ఎమ్మెల్యేని, ఉన్నతాధికారులను కలిసి తన గోడు వెల్లబోసుకుంటానని తనకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్సార్‌నగర్ లో మహా పడిపూజ



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్ లో ఆదివారం కేతిరి లావణ్య-రాజశేఖర్ గురుస్వామి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాచర్ల రాజు అయ్యవారు ఆధ్వర్యంలో భక్తులు అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో కేతిరి సమ్మక్క, సంతోష్, పసులాది మల్లయ్య, మచ్చర్ల స్టాలిన్, ముడుసు నరసింహ, పున్నం ప్రభాకర్ అంబాల సత్యం, సుభాష్, కొంగర సుదర్శన్, ఏపీ శ్రీను, చీకటి రవి, వంగ చందు, హైమావతి, రాపర్తి సతీష్, పిట్టల సంజీవ, పద్మ, రాధిక, రాజేశ్వరి, రజిత, వినకర్, మధు, వినమల, తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు చిన్నస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధనే అంతిమ లక్ష్యంగా ఈనెల 21న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ (టిఎస్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు, దళితరత్న నమిండ్ల చిన్నస్వామి మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం కాశిబుగ్గ జంక్షన్ లో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చలో ఢిల్లీ- మాదిగల లొల్లి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ (టీఎస్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల చిన్నస్వామి మాదిగ మాట్లాడుతూ ఏబిసిడిల వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 28 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికి అన్ని పార్టీల మద్దతు ఇచ్చాయన్నారు. బిజెపి 1997 నుంచి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిందని, 2014లో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాదిగలను మోసం చేసిందన్నారు. గత నెలలో హైదరాబాదులో జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని చెప్పడం మాదిగలను మరోసారి మోసం చేయడమేనన్నారు. గతంలో లోకురా కమిషన్, జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, ఉషా మెహరా కమిషన్ లు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని స్పష్టమైన నివేదిక ఇచ్చాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వంగపల్లి శ్రీనివాస్ నాయకత్వంలోనే మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) నర్సంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, దళితరత్న వడ్డూరి కుమారస్వామి మాదిగ, గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల దయాకర్ మాదిగ, నాయకులు జన్ను రాజేష్, నలిగంటి తిరుపతి, మేకల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాయినికి సీపీఎం శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎక్సైజ్‌హౌస్ కాలనీ



సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బొట్ల చక్రపాణి ఆదివారం సర్క్యూట్ గెస్ట్ హౌస్ లో వరంగల్ వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి, శుభాకాంక్షలు తెలియచేశారు. వారితో పాటుగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్స్ ఎస్.వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, టి.ఉప్పలయ్య జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, వంకుడోతు వీరన్న నాయక్, మంద సంపత్, డి.తిరుపతి, తదితరులు అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని పెంబర్తి సర్పంచ్ జోరుక పూల నూతనంగా ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన కేఆర్.నాగరాజును ఆదివారం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతగా పెంబర్తి గ్రామ అభివృద్ధికి పెద్ద పీట వేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అత్యవసర సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దొమ్మాటి సాంబయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంకట్‌రెడ్డి, సౌరం సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, వట్టే శ్రీనివాస్‌రెడ్డి, చంటిరెడ్డి, మధుకర్, శ్రీనివాస్, తాళ్లపెల్లి మొగిళిగౌడ్, జగన్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

టిఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-పరకాల



పరకాల నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని దామెర మండల కేంద్రం లోని ఏఎస్ఎం ఫంక్షన్ హాల్ లో జరిగే టిఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం లో పరకాల పట్టణం, పరకాల, నడి కూడా, ఆత్మకూర్, సంఘం, గీసుకొండ, దామెర, జిహెచ్ఎంసి పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉదయం 11 గంటలకు జరిగే ఆత్మీయల సమ్మేళనంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం హర్షనీయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించడం హర్షనీయమని వర్ధన్నపేట నియోజ కవర్గం 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకట రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేద, బడుగు బలహీన వర్గాల మహిళల మొహాల్లో ఎక్కడ లేని సంతోషం కనబడుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి తెలంగాణ రాష్ట్ర మహిళల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకున్నదన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఉచిత బస్సు ప్రయాణంపై పొంతన లేని మాటలు మాట్లాడుతున్నారని వారి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఆర్టీసీ నష్టాల్లో ఉండడానికి గత ప్రభుత్వమే కారణమన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై పక్కా క్లారిటీతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. మహిళా లోకం సీఎం రేవంత్ రెడ్డికి ఎప్పుడు అండదండగా నిలుస్తుందన్నారు.

ఒకే విద్యార్థికి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు



నవతెలంగాణ-దామెర

ఓ విద్యార్థి ఏకకాలంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు. దామెర మండలంలోని తక్కళ్లపాడు గ్రామానికి చెందిన కొత్తపల్లి అరవింద్ పాఠశాల స్థాయి నుంచి విద్య లో రాణిస్తూ గురువుల గ్రామస్తుల మన్ననలను పొందేవాడు. కష్టపడి చదువుతూ హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ వరకు పూర్తి చేశాడు. ప్రభుత్వ ఉద్యోగ సాధనే లక్ష్యంగా గత కొంతకాలంగా పలు ఉద్యోగ పోటీ పరీక్షలు రాస్తున్నారు ఇటీవల వెలువడిన ఫలితాల్లో సింగరేణి సంస్థలో గ్రేడ్ 2 ఆఫీసర్గా' హైదరాబాదులోని జీఎస్టీ సంస్థలో జూనియర్ అసిస్టెంట్ గా ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి హౌరా అనిపించాడు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి తాతయ్య అమ్మమ్మ ప్రోత్సాహం అమ్మ శ్రీమాతా అన్న హరీష్ సహకారం మరువలేనిది అన్నారు. అదేవిధంగా త్వరలో వేలు పడనున్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో గ్రూప్ 4 ఫలితాల్లో కూడా ఉద్యోగం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్నారం దర్గా లో మొక్కులు చెల్లించుకున్న పీఏసీఎస్ చైర్మన్



నవతెలంగాణ-ఆత్మకూరు

పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపొందడంతో ఆదివారం ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారం షరీఫ్ లో మొక్కిన మొక్కులు చెల్లించుకున్నారు. పరకాల నియోజకవర్గంలోని రైతులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు అన్నారం షరీఫ్ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ పరకాల నియోజకవర్గం ప్రజల పై ఉండాలని ఆ దేవున్ని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.

చిన్నారులను ఆశీర్వదించిన కీర్తిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్ సోదరుడు ప్రసాద్-చైతన్య దంపతుల కుమార్తెలు రితిక, భార్గవిల సారీ ఫంక్షన్ ఆదివారం జరిగింది. ఈ వేడుకకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆమె వెంట మండల నాయకులు ఉప్పు రాజు, నరహరిశెట్టి రామకృష్ణ, కానుగుల నాగరాజు, బాసాని నవీన్, కడారి చంద్రమౌళి, పవన్ పాల్గొన్నారు.



నమ్మకంతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

ప్రజాశీర్వాదంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా
ఆయా గ్రామాల విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి





నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని వర్ధన్నపేట నియొజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని హసన్‌పర్తి, సీతంపేట, గంటూర్‌పల్లి, పెంబర్తి గ్రామాలలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీను ద్దేశించి ఆయన మాట్లాడారు. ఎమ్మె ల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం హసన్‌పర్తి మండలంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే నాగరాజు మొట్టమొదటి సారిగా కిట్స్ క్రాస్‌రోడ్డులోని ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరసావమి దేవస్థానంలోని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుకు ఆలయ చైర్మెన్ లక్ష్మణ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ పూజారులు వేదాంతం పార్థసారదాచార్యులు, అరుట్ల శ్రీదరాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే బైక్ ర్యాలీగా హసన్‌పర్తికి చేరుకొని బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బస్టాండులో ప్రతి కార్యకర్తను భుజం తట్టి ధైర్యం చెప్పారు. మార్పు కావాలని ప్రజలు కోరుకున్నారని మార్పు కోసం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో అంతర్గత విభేదాలను పక్కనబెట్టి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు. ఈ సందర్భంగా సీతంపేట, గంటూర్‌పల్లి, పెంబర్తి గ్రామాలలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ప్రజలను, పార్టీ శ్రేణులను, ప్రజాప్రతినిధులను స్వచ్ఛందంగా కలుసుకొని మార్పుకోసం సహకరించాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పక్షపాతం లేకుండా అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించేందుకు సహకరించాలని కోరారు. ఒక సాధారణ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన తనకు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇవ్వగా ఓట్లు వేసి నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరించి కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. పార్టీ గెలుపులో నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన గెలుపులో శక్తివంచన లేకుండా పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ బిల్ల ఉదయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ జోరుక పూల, ఉపసర్పంచ్ విజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామంచ దయాకర్, మాజీ సర్పంచ్‌లు చిర్ర తిరుపతిగౌడ్, నద్దునూరి చేరాలు, పోరెడ్డి కిషన్‌రెడ్డి, జిల్లా నాయకులు దొమ్మటి సాంబయ్య, పింగిళి వెంకట్‌రెడ్డి, పోరెడ్డి చరణ్‌రెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, బల్సుకూరి శ్రీనివాస్, జన్ను రవిందర్, సౌరం సుధాకర్, ఆకుల కుమార్, గడ్డం శివరాం, బండ ప్రదీప్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, చంటిరెడ్డి, మూల తిరుపతి, నరోత్తంరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రావుల శ్రీకాంత్, ముస్కు బాబు, చిర్ర తిరుపతిగౌడ్, గుంపుల రణధీర్‌రెడ్డి, గుండా ప్రకాశ్, రాజీవ్‌గాంధీ, రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు మండల ఇంచార్జిగా మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి నియామకం

నవతెలంగాణ-వేలేరు



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిగా మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డిని నియమించారు. మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రం వేలేరులో ఆదివారం సన్మానించారు. ఈసందర్భంగా మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సింగపురం ఇందిర తనను వేలేరు మండల ఇంచార్జీగా నియమించినందుకు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోవు ఆరు గ్యారెంటీలలను మండల ప్రజలకు చేరే విధంగా సింగపురం ఇందిర అధ్వర్యంలో కృషిచేస్తామని తెలిపారు. తెలంగాణలో ప్రజాస్వామ్య ప్రభుత్వం అధికారంలోకి రావడంపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి, వేలేరు మండల ప్రజలకు శుభపరిణామమన్నారు. ఈకార్యక్రమంలో వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్, మండల యువజన విభాగం అధ్యక్షులు, ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, వేలేరు గ్రామశాఖ అధ్యక్షులు జుర్రు సంపత్, సీనియర్ నాయకులు కీర్తి వెంకటేశ్వర్లు, కూరపాటి రమేశ్, లక్ష్మణ్ నాయక్, జోడుముంతల సంపత్, శ్రీపతి రమేష్ మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వీఎంసీ కాలేజ్ ఆధ్వర్యంలో మెరిట్ ఎగ్జామ్

నవతెలంగాణ-నయీమ్‌నగర్





వీఎంసీ కాలేజ్ హనుమకొండ బ్రాంచ్ ఆధ్వర్యంలో లెవెల్-1 టాలెంట్ మెరిట్ ఎగ్జామ్ ఆదివారం నిర్వహించారు. ఈ ఎగ్జామ్ లో సుమారు 1600 మంది విద్యార్థులు హాజరైనట్లు హనుమకొండ బ్రాంచ్ చైర్మన్ ఓడెల రమేష్ తెలిపారు. ఈ ఎగ్జామ్ ద్వారా టాప్ 10 పర్సంట్ విద్యార్థులు లెవెల్-2 కు అర్హత సాధిస్తారని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యతోపాటు ఐఐటి, జేఈఈ, నీట్ కోచింగ్ కొరకు ఢిల్లీ కేంద్రంగా దేశంలో 60 కి పైగా బ్రాంచ్ లు ఉన్నాయన్నారు. .వరంగల్ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో ఈసంవత్సరం వరంగల్‌లో స్థాపించినట్లు తెలిపారు. ఎగ్జామ్ నిర్వహించడంలో సహకారం అందించిన పాఠశాల యాజమాన్యాలకు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు .ఈకార్యక్రమంలో కాలేజీ క్యాంపస్ డీన్,సెంటర్ హెడ్, వైస్ ప్రిన్సిపాల్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి సీతక్క కు ఘన స్వాగతం పలికిన ఎంపీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా మొదటిసారిగా బాధ్యతలను స్వీకరించి ములుగు నియోజకవర్గం వస్తున్న సీతక్క కు ఆత్మకూర్ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ ఆత్మకూరు మండలం హౌజుబుజుర్గ వద్ద ఆదివారం ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈసందర్భంగా ఎంపీపీ దంపతులు సీతక్క ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కటాక్షపూర్ పెద్ద చెరువు సమస్యలపైన వినతి పత్రాన్ని అందజేశారు. జాతీయ రహదారి పైన కటాక్ష పూర్ మత్తడి పై హై లెవెల్ వంతెన నిర్మాణం త్వరితగతిన జరిగేలా చొరవ చూపాలని మంత్రి సీతక్క కు కోరారు. ఈమేరకు స్పందించిన సీతక్క ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో మండల అధికార ప్రతినిధి ఎండి గఫూర్, సీనియర్ నాయకులు మండ కుమారస్వామి దామేర రాజు, సయ్యద్ భక్సర్ సురేష్ , మౌలానా కమాల్ , సారయ్య ,సదయ్య, మొగిలి ,యూత్ నాయకులు షరీఫ్, సయ్యద్ కరీం, గుమ్మడి ఇమామ్, హుస్సేన్ బోబ్బిలి, సద్దాం హుస్సేన్, కరీం ఇష్టాకార్ చిన్ని తదితరులు ఉన్నారు.



మంత్రి సీతక్కకు స్వాగతం పలికిన సర్పంచ్ పర్వతగిరి రాజు

గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రిగా మొదటిసారిగా బాధ్యతలను స్వీకరించి ములుగు నియోజకవర్గం వస్తున్న సీతక్క కు ఆత్మకూర్ సర్పంచ్ రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు సీతక్క ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ రాజు మంత్రి సీతక్క ను గ్రామ అభివృద్ధికి తమరి సహకారం ఉండాలని కోరారు. మంత్రి రాజు తో మాట్లాడుతూ అభివృద్ధికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రి ని కలిసిన వారిలో సొసైటీ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్, చౌళ్ళపల్లి సర్పంచ్ కంచె రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, కిరీటి, గ్రామ అధ్యక్షులు భయ్య కుమారస్వామి, మత్స్యశాఖ చైర్మన్, బయ్య తిరుపతి, జైపాల్ రెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ మాదాసి శ్రీధర్, శ్యామ్, తిరుపతి ,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పెంబర్తిలో కాంగ్రెస్ కుమ్ములాట

కొత్త ఎమ్మెల్యేకు తప్పని తలపోటు

నవతెలంగాణ-హసన్‌పర్తి





మండలంలోని పెంబర్తిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కుమ్ములాటలు మొదలయ్యాయి. పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపునివ్వకుండా సోకాల్డ్ వైట్ కాలర్ పార్టీ శ్రేణుల పెత్తనం ఏంటని కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ప్రజల్లో నమ్మకం లేని నాయకులు ఎమ్మెల్యే వెంట తెల్లబట్టలు వేసుకొని రాజకీయం చేయడమేంటని స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ముందే పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వకుండా బ్లాక్‌మేయిల్ రాజకీయం చేసే వారిని పక్కనబెట్టుకొని విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడంపై పలువురు కార్యకర్తలు నిరసన చేశారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని సోకాల్డ్ వైట్ కాలర్ నాయకులను నమ్ముకుంటే ఎమ్మెల్యేకు ప్రజల నుంచి వ్యతిరేక తప్పదని ఇటువంటి వారిని దూరం పెట్టి ప్రజల్లోకి రావాలని పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యేను పట్టుబట్టారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మొదలైన గ్రూపు తగాదాలు కొత్త ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారాయి. పార్టీ పటిష్టత కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీ శ్రేణులను గుర్తించకపోవడంపై నిరాశావాదులు ఎమ్మెల్యే ముందే తమ అక్కసును వెళ్లగక్కారు. అంతేకాకుండా గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఫోటోలతో కూడిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఫోటోలు కలిగిన బ్యానర్‌ను విజయోత్సవ ర్యాలీ ముగియకముందే అందరూ చూస్తుండగానే చించివేయడం గ్రామంలో కలకలం రేపింది. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న గ్రూపుతగాదాలతో ఆ పార్టీ పటిష్టత రోజురోజుకు దిగజారుతుందన్న నిందలు సొంత పార్టీలోనే వినిపిస్తున్నాయి. ఇప్పటికైన కొత్తగా గెలిచిన ఎమ్మెల్యే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేసే నాయకులను, కార్యకర్తలకు తగిన గుర్తింపునివ్వాలని, సోకాల్డ్ వైట్ కాలర్ నాయకులను, బ్లాక్ మేయిల్ రాజకీయాలకు పాల్పడేవారిని, కోవర్టులను ఏరివేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పలువురు మండల కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

మండలంలో విచ్చల విడిగా బెల్టు షాపులు

చిన్న వయస్సులోనే వైధవ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న బెల్టు షాపుల మూసివేతకు చర్యలు తీసుకుంటామని సీఎం రేవంతర్‌రెడ్డి ఉద్ఘాటించారు. దీంతో మద్యం ప్రియుల కుటుంబాలకు కొంత ఊరట నిచ్చింది. బెల్టుషాపుల మూసివేతతో మద్యం ప్రియుల కుటుంబాలలో కొంత ఆర్థిక భారం తప్పడమే కాకుండా వారి నుంచి వేదింపులు కూడా సమసిపోతాయనే ఆనందంలో ఉన్నారు. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలుకాకపోవడంతో మద్యం ప్రియుల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నారు. సీఎం రేవంతర్‌రెడ్డి చెప్పినట్లుగా ఆదిశగా ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం పట్ల నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం బెల్టు షాపుల మూసివేతకు తక్షణ చర్యలు తీసుకొని మద్యం ప్రియుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని పలువురు బాధిత కుటుంబాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

చిన్న వయస్సులోనే వైధవ్యం

మండలంలో విచ్చల విడిగా నిర్వహిస్తున్న బెల్టుషాపులతో చిన్న వయస్సులోనే యువతులు వైదవ్యానికి గురవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్ షాపు నిర్వాహకులు చిన్న పిల్లలకు మద్యం అమ్మకూడదన్న కనీస నిబంధనలు పాటించకపోవడం ఒక ఎత్తైతే విచ్చల విడిగా బెల్టుషాపులు నిర్వహిస్తూ స్వలాభాపేక్షే ధ్యేయంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతో గ్రామాలలోని యువకులు సమయ పాలన పాటించకుండా నిర్వహిస్తున్న బెల్టుషాపులలో మద్యం కొనుగోలు చేసి యువకులు మద్యం మత్తులో తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవడంతో చిన్నతనంలోనే యువతులు వైదవ్యానికి గురై తమ జీవితాలు దుర్భరమవుతున్నాయని బాధిత కుటుంబ సభ్యులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

పరకాల పశువుల సంతలో జయపూర్ మేకల విక్రయాలు

నవతెలంగాణ-పరకాల



నియోజకవర్గ పట్టణ కేంద్రం లోని గోర్లు,మేకల, పశువుల సంతలో రాజస్థానీ రాష్ట్రానికి చెందిన జైపూర్ మేకల అమ్మకాలు చేస్తున్న సంఘటన పలువురిని ఆకర్షిస్తున్నాయి. ఆదివారం పరకాల పశువుల సంత ప్రత్యేక సంతతను కలిగి ఉండడంతో పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల సమీప గ్రామాలకు ప్రధాన కేంద్రంగా పరకాల పట్టణ కేంద్రం ఉండడంతో పలు శుభకార్యాలు జరుపుకునే ప్రజలకు ఎంతో అనువైన కేంద్రం కావడంతో వివిధ ప్రాంతాల నుండి మేకలను, గొర్రెలను సంతకు తీసుకొచ్చి క్రయవిక్రయవిక్రయాలు చేయటం పరిపాటే భూపాలపల్లి జిల్లా లోని కరకపల్లి గ్రామానికి చెందిన మేకల అమ్మకారి వ్యాపార నిమిత్తం రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ ప్రాంతానికి చెందిన వెరైటీ ఆకారంలో కొమ్ములు కలిగిన మేకలు సుమారు ఒక్కొక్కటి 30 నుండి 50 కిలోల మధ్య బరువు గల మేకలను పరకాల పశువుల సంతతో పాటు సుదూర ప్రాంతాల సంతలకు సైతం వాహనాల్లో తరలిస్తూ క్రయవిక్రయాలు చేస్తూ వ్యాపారం చేస్తుంటామని వారు చెప్పటం, అలాగే సుమారు ఒక్కొక్క మేక విలువ రూ.పదివేల నుండి రూ.15 వేల వరకు ధర పలకడంతో కొనేవారు పెద్ద మొత్తంలో సంతకు వచ్చి కొనుగోలు చేస్తుండటం విశేషం.

జాతీయ స్థాయి యోగా పోటీలకు దామెర విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-దామెర

దామెర గ్రామానికి చెందిన సానబోయిన ప్రణవి అండర్-19 యోగ విభాగంలో ఎంపికైన సందర్భంలో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రణవి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల ఉరుసు గుట్ట వరంగల్ లో ఇంటర్ మొదటి సంవత్సరము చదువుచున్నది. ఈనెల 19 నుండి 23 తేదీలలో కలకత్తాలో జరుగు పోటీలలో పాల్గొననున్నది. డిసెంబర్ 8 9 తేదీలలో నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని తృతీయ బహుమతిని సాధించి కలకత్తాలో జరుగు పోటీలకు ఎంపికైన సందర్భంగా జడ్‌పిహెచ్ఎస్ దామెర హెడ్మాస్టర్ రాజేష్ కుమార్ పీఈటి కమలాకర్ గ్రామస్తులు అభినందించారు.

నవతెలంగాణ 3
జనగామ
సోమవారం | డిసెంబర్ 18, 2023 | www.navatelangana.com

ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండల కేంద్రంలో ఆటో యూనియన్ నూతన కమిటీ ముఖ్య సలహా సభ్యులు రాజారపు జయపాల్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడుగా శివునిపల్లి గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు గుర్రం మధు ఎన్నికయ్యారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా సింగాపురం జోజి, ప్రధాన కార్యదర్శిగా నీల మొగిలి, కార్యదర్శి గజవెల్లి దయాకర్, సహాయ కార్యదర్శిగా వి.శ్రీనివాస్, కోశాధికారి బాస్కుల సమ్మయ్య ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి పాటుపడతానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గుర్రం కిషన్, పార్నంది బిక్షపతి, అఖిల్, చిన్నా, వేణు, అశోక్, ప్రవీణ్, యాదగిరి, రవి, హరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో విష్ణు దుర్గామాత, బొడ్రాయి గ్రామ దేవత మహోత్సవాలకు ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి విచ్చేసి దేవతలను దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, సాగునీటి సాధన కమిటీ కన్వీనర్, భారతి డైరీ చైర్మన్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, నాయకులు పొట్లపల్లి శ్రీధర్ బాబు, కొయ్యడ రాందాసు, డాక్టర్ వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, నియోజక వర్గ సోషల్ మీడియా ఇంచార్జీ రంగు రమేష్, ఎదునూరి రవీందర్, లోడెం రజిత రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



సీఎంను కలిసిన అర్చక ఉద్యోగులు

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అర్చక ఉద్యోగులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ఎస్ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అర్చక ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్, పాలకుర్తిలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్న బీవీఆర్ శర్మతో పాటు పలువురు అర్చక,ఉద్యోగులు హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ మాట్లాడుతూ అర్చకఉద్యోగులకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్చక, ఉద్యోగులు అధైర్య పడవద్దని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నాడని తెలిపారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించేందుకు కృషి చేస్తామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు .దేవాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు, ప్రమోషన్లు లేవని సీఎం దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని ఆలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారన్నారు. 2014 తర్వాత ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులకు గ్రాంట్ ఇన్ ఎయిర్ ద్వారా వేతనాలు చెల్లించాలని సీఎంను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకఉద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ శర్మ, ఉపాధ్యక్షుడు తక్కర్సు సత్యం, ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్, డిడిఎన్ఎస్ ఉపాధ్యక్షుడు నరేందర్, అర్చక జేఏసీ నాయకులు పాల్గొన్నారు.





నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ వీరన్న, యాదలక్ష్మీ దంపతులకు మార్తె ప్రియాంక వివాహానికి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్, సర్పంచ్ విజయమనోహర్, నాయకులు సంజీవరెడ్డి, దీలిప్ రెడ్డి, ఉప్పలయ్య, బృగుమహర్షి అనిల్, సంపత్, నర్సింహులు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగాయ కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి, మాజీ జెడ్పీటీసీ సిద్దులు, నాయకులు బెజాడి బీరప్ప, గవ్వల మల్లేశం, విజయభాస్కర్, మదార్, మధు, వెంకటేష్, భిక్షపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగర బీఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి కూతురి వివాహ వేడుకలకు ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, శ్రీరాం సుదీర్, సలిదండి సుధాకర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబ్, మాజీ ఎంపీటీసీలు ఏదునూరి సిరి శ్రీనివాస్, పసులేటి వెంకటరామయ్య, గ్రామ రైతు కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, తొర్రూరు మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ్య, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, రాపోలు సుదర్శన్, గిరాగాని రవి, శ్రీరాం ప్రవీణ్, శ్రీరాం యాకన్న తదితరులు ఉన్నారు.



జర్నలిస్ట్ కుటుంబానికి అభినందనలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం స్టేషన్ కిష్టాపురం వాస్తవ్యులు ప్రముఖ ఆరిస్ట్, సీనియర్ పాత్రికేయులు వేల్పుల రాజేశ్వర్-లక్ష్మిప్రసన్న దంపతుల నూతన గృహప్రవేశానికి మాజీ మండలాధ్యక్షులు దామారకొండ ప్రవీణ్ కుమార్, సమ్మయ్య గౌడ్ చిలువేరు, హాజరై నూతన వస్త్రాలు అందజేసి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

హైమావతి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన మేకల రామయ్య సతీమణి హైమావతి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. మండల పరిధిలోని నర్సతండాకు చెందిన లూనావత్ బోడియ నాయక్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయి





- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూర్ పట్టణంలోని యతి రాజారావు పార్కులో బేస్‌బాల్ క్రీడలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రీడా పోటీల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తామని, ప్రభుత్వం తరపున క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. నేను కూడా స్కూల్‌లో ఉన్నప్పుడు రన్నింగ్‌లో ఫస్ట్ ఉండేదాన్ని అని అన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ చదువులో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ జ్యోతి, రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఎంపీపీ చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, క్రీడా కన్వీనర్ చెడుపల్లి లింగయ్య, కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు గజానంద్, భూసాని రాము, సోమేశ్వరరావు, పెద్దగాని సోమయ్య, సోమన్న, మోహన్, కిషన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల కోసం ఎదురు చూపులు..?



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మారుతుంటాయి. కేంద్ర ప్రభుత్వం 2018లో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా సంవత్సరానికి ఐదు లక్షల రూపాయల వరకు ఒక కుటుంబానికి ఆరోగ్య భీమాను ఉత్తరాది రాష్ట్రాలలో ప్రవేశపెట్టి అమలు పరుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 2023లో జనవరి నుంచి అమలు చేయుటకు ప్రారంభించింది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంగానే అమలు చేయుటకు సిద్ధమైంది. జనవరి నుంచి మీసేవ కేంద్రాల ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రజలందరికీ వ్యక్తిగతంగా కార్డులు మంజూరు చేస్తున్నారు.

మూడు నెలలుగా ఆగిన కార్డుల జారీ ప్రక్రియ...

శాసనసభ సాధారణ ఎన్నికల కారణంగా గత మూడు నెలలుగా ఆరోగ్యశ్రీ కార్డుల ఈ కేవైసీ, కార్డుల డౌన్లోడ్ ఆప్షన్ నిలిపివేశారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిలిపివేశారు. గతంలో మంజూరు చేసిన కార్డులపై గత ప్రభుత్వం ముఖ్యమంత్రి ఫోటోతో ఉంది. ప్రభుత్వం మారడంతో గతంలో ఇచ్చిన కార్డులను మారుస్తారా..? లేదా కొనసాగిస్తారా..? అనే సందేహం ప్రజల్లో నెలకొంటున్నది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అమలు చేస్తామని ప్రకటించింది. 2023 జనవరి నెలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించినా ఇంతవరకు వాస్తవంగా ఆచరణలోకి రాలేదు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం ఎప్పుడు ప్రారంభిస్తుందోనని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

తెలంగాణలో బీఆర్ఎస్ ఖాళీ

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిలకర యాలాద్రి



నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీ అని పేరు మార్చిన రోజు నుండి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతోందని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు జిలకర యాలాద్రి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమ పార్టీగా ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీని ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీగా పేరు మార్చి దేశ స్థాయిలో పోవాలని చూడడం వల్ల ఆ రోజు నుండి ఆ పార్టీకి పతనం ప్రారంభమైందన్నారు. ఈ క్రమంలోనే టిఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ ఖాళీ అయిందన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టిన వ్యక్తికి జాతీయ పార్టీలో ఒక మంచి హోదా ఉంటుందన్నారు.ప్రాంతీయ పార్టీలో పేదవాడికి చోటు ఉండదని, పేదవాన్ని పట్టించుకోవడంలో ప్రాంతీయ పార్టీలు విఫలం చెందుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే ప్రాంతీయ పార్టీలు పక్కనపెట్టి జాతీయ పార్టీలకు ప్రజలు పట్టంకడుతున్నారని జీలకర యాలాద్రి అన్నారు.

అభివృద్ధి చేయడం పాపమా..?

- మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మానుకోట ప్రజలకు 365 రోజులు మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉండి సంక్షేమ ఫలాలు అందించడం పాపమా..? అని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మహ్మద్ నజీర్ అహ్మద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతీ గ్రామం నుండి నాయకులు మాట్లాడిన విషయాన్ని కూలంకషంగా విన్న తర్వాత వాళ్ళ యొక్క నిజస్వరూపాలను వాళ్లలో ఉన్న అభ్యంతరాలను కులంకషంగా వెళ్లిబుచ్చడం జరిగిందని, అన్ని గ్రామాల, మండల నాయకులు సరిగా పనిచేయడం లేదని, మండలం, గ్రామ నాయకులు తప్పు చేశారని ఆరోపించారు. కానీ పార్టీ నచ్చకపోతే ఈసమావేశం నుండి వెళ్లిపోండి కానీ నా పక్కనే ఉండి వెన్నుపోటు పొడిచినటువంటి కార్యకర్తలు అవసరం లేదన్నారు. శాసనసభ ఎన్నికల ప్రక్రియలో చాలామంది నాయకులు అభద్రతాభావంతో పనిచేశారని మనం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నాం వంద మందికి ఒకరు చొప్పున బూత్ కమిటీ వేసుకోండి పది సంవత్సరాల కాలంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలం అందింది, ప్రతీ కుటుంబాన్ని తట్టి మీకు ఈ సంక్షేమ ఫలం అందింది మాకు ఓటేయండి అని అడిగిన చరిత్ర నాయకులకు లేదన్నారు. ఏ ఒక్క నాయకుడు కూడా కింది స్థాయి వరకు కార్యకర్త దగ్గరికి వెళ్లి అడిగిన చరిత్ర లేదని విమర్శించారు. మహబుబాబాద్‌లో రెండు రోజులలో 52మంది సర్పంచ్‌లను ఏకగ్రీవంగా చేసిన ఘనత శంకర్ నాయక్ దక్కిందన్నారు. ఉద్యమకారులు చాలామంది తమ జీవితాలను త్యాగాలు చేస్తేనే తెలంగాణ సాధించుకున్నాము. 2014 ఫిబ్రవరి 6 నుండి నేటి వరకు మహబూబాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత శంకర్ నాయక్ దక్కిందన్నారు. ప్రతిరోజు నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజల బాగోలను చూసుకోవడం తప్ప ప్రతీ ఇంటికి ఏదో రకంగా సంక్షేమ పథకం అందిందన్నారు. అంతేకాకుండా మహబూబాబాద్‌ను విద్యా హబ్‌గా మార్చడం పాపమా..? మానుకోటను అన్ని విధాలుగా అభివృద్ధి చేసినందుకు పాపమా..? ప్రతీ తండాకు ప్రతీ గ్రామ పంచాయతీకి రోడ్డుకు వేయడం పాపమా..? అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు పంపిణీ చేయడం పాపమా..? అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ స్థాయి నుండి ఏ స్థాయిలో అభివృద్ధి చేశామనేది ప్రజలకు తెలుసన్నారు. కానీ అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఎలా అమలు చేస్తారో..? గ్యారెంటీ పథకాలలో 13 సంక్షేమ పథకాలు అమలు చేసే వరకు వేచి చూద్దామన్నారు. భూ కబ్జాదారుడు అని ఎవరైనా భూకబ్జా చేసిన దాన్ని నిరూపించినట్లయితే మేము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. మండల నాయకులకు, కార్యకర్తలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో మంచి సపోర్ట్ చేసి స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రజల నిర్ణయాన్ని శిరసా వహిస్తానన్నారు. మెడికల్, ఇంజనీరింగ్, గురుకులాలను ఏర్పాటు చేసి మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. అంతేకాకుండా కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడద్దని, ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఎవరు కూడా అధైర్య పడకుండా పార్టీ కోసం పని చేయండని, పార్టీని బదనం చేసే పనులు మానుకోవాలని ప్రతీ కార్యకర్తకు సూచించారు. ఎసమయంలోనైనా ఫోన్ చేస్తే ఆదుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పరిషత్ చైర్మన్ ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మహబూబాద్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాదారం సత్యనారాయణరావు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, కేసముద్రం విలేజ్ సర్పంచ్ యనమల ప్రభాకర్, ఇంటికన్నె సర్పంచ్ గణపారపు సరిత రమేష్, ధనసరి సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు ఆగే మంజుల వెంకన్న, సట్ల వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా తంగళ్ళపల్లి కృష్ణ



నవతెలంగాణ-గూడూరు

మండల ఆటో యూనియన్ మండలాధ్యక్షులుగా తంగళ్ళపల్లి కృష్ణను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా మండల కమిటీ గౌరవాధ్యక్షుడిగా బానోత్ హరి,ప్రధాన కార్యదర్శిగా దుర్గాల సోమశేఖర్, ఉపాధ్యక్షులుగా అజీజ్, కోశాధికారి నవీన్, సహాయ కార్యదర్శి సాంబయ్య, గౌరవ సభ్యులు సోమ నరసయ్య, పొన్నం నరసయ్య, సాంబయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తంగళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ ఆటో యజమానులు, డ్రైవర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్యాను కలిసిన బాల్యతండా వాసులు



నవతెలంగాణ-మరిపెడ

మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్‌ను మండలంలోని బాల్య తండా వాసులు జరుపుల కాలు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత పలు తండాలకు చెందిన వాసులు ఆయనను మర్యాదపూర్వకంగా కలవడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా కార్యకర్తలతో రెడ్యానాయక్ మాట్లాడుతూ ఓడినా, గెలిచినా ప్రజల మధ్య ఉండటమే నాకిష్టమని ప్రజల కోసం నిరంతరం పని చేస్తానని కార్యకర్తలు ఎవరు ధైర్యం చెందవద్దని మీకోసం నేనున్నా అంటూ వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జరుపుల కాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ హరి నాయక్, పార్టీ అధ్యక్షులు బానోతు పాప, నాయకులు వీరన్న, హరి, ధన్సింగ్, లాలు, అజ్మీర రమేష్, బాలు నాయక్, ఆలు, రామకోటి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి సెకండ్ ఈఎంఆర్ఎస్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 14 నుంచి 16 వరకు సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో జరిగిన రెండవ రాష్ట్రస్థాయి ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీల్లో మండలంలోని నామలపాడు ఈఎంఆర్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచి అథ్లెటిక్స్‌లో ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో బంగారు పథకాలు ఏడు, వెండి పథకాలు నాలుగు, కాంస్య పథకాలు నాలుగు మొత్తం 15 పథకాలతో పాటు, అథ్లెటిక్స్‌లో అండర్ 14 విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థుల్లో పౌర్ణమి, కృష్ణకుమారి, భారతి, హేమలత, విజయ, విద్య శ్రీ, చందన, శ్రీనిధి, జయశ్రీ, దయాన విద్యార్థులు ఉన్నారు.వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ కె.రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ జి.గీత, పిఈటి విజయనిర్మల, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని రాజుతండ పంచాయతీ ఎర్రమట్టి తండాకు చెందిన భూక్య వినయ్ అనే నిరుద్యోగ యువకుడు ఉద్యోగం రావట్లేదనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోగా మృతుడి కుటుంబాన్ని బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజక వర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. చదువుకున్న యువత పట్టుదలతో చదివి ఉద్యోగాలు సంపాదించాలని, తొందరపడి ఆత్మహత్యలు చేసుకొని తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చుతూ, జీవితాన్ని వృథా చేసుకోవద్దని కోరారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పుల్లూరు మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, బీఎస్పీ నాయకులు వినోద్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





క్రీడాకారులకు క్రాస్ కంట్రీ పోటీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం జరిగిన క్రాస్ కంట్రీ పోటీల్లో 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారని మహబూబాబాద్ క్రీడా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాస నాగమణి తెలిపారు. ఇందులో 20, 18, 16 సంవత్సరాల బాల బాలికలు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులను ఈనెల 23న జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
సోమవారం | డిసెంబర్ 18, 2023 | www.navatelangana.com



వెంకటేశ్వరస్వామి ఆలయం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం ఆలయం ప్రాంగణంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఓలం మురళి, ప్రధాన కార్యదర్శిగా బచ్చు పరమేశ్వర్, కోశాధికారిగా కోయగూర యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చీకటి వెంకట రామ నరసయ్య, అంబటి మహేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా హనుమాన్ల వేణుగోపాల్ రెడ్డి, శ్రీరామ్ సంతోష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా వద్దిరాజు దేవేందర్, ఎస్.వెంకట స్వామి, ఓలం రాజేశ్వరరావులను నియమించారు.



పాత పెన్షన్ ప్రకటించడం హర్షణీయం

- టీఎస్ సీపీఎస్ఈయూ మండల శాఖ

నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్రంలోని ఉద్యోగులకు త్వరలో పాత పెన్షన్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వర్తింపజేయునట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారని టీఎస్ సీపీఎస్ఈయు మండలాధ్యక్షులు భానోత్ రవీందర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గవర్నర్‌కు ధన్యవాదములు తెలిపే తీర్మానం పై ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కాంగ్రెస్ గవర్నమెంట్ కట్టుబడి ఉందని వ్యాఖ్యానించడం పట్ల ఆ సంఘం నాయకులు రవీందర్, ప్రధాన కార్యదర్శి దస్తగిరి, కోశాధికారి భూక్య రవీందర్ ధన్యవాదములు తెలిపారు.

లంబాడీ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి

- టిఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భధ్రు

నవతెలంగాణ-బయ్యారం



స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ అన్న, ఇందిరాగాంధీ అన్న లంబాడి వారికి ఎనలేని అభిమానం, గౌరవమని టిఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. భద్రునాయక్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలో రావడానికి సుమారు అరవై స్థానాలలో గెలవడానికి లంబాడీ సామాజిక వర్గం వారి ఓట్లే కీలకం అని వారు పేర్కొన్నారు. తెలంగాణలో సుమారుగా 15 శాతం జనాభా కలిగి ఉండి, కాంగ్రెస్ పార్టీ రాజ్యాధికారం చేజింక్కించు కోవడంలో కీలక పాత్ర పోషించిన లంబాడి సామాజిక వర్గంకు మంత్రి పదవి తక్షణమే ఇచ్చి వారికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రభాస్ ఫ్యాన్స్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తొర్రూరు

ప్రభాస్ ఫ్యాన్స్ యువసేన యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా పందుల యాకన్న, ఉపాధ్యక్షులుగా గద్దల సతీష్, మంగళపల్లి సదిన్, ప్రధాన కార్యదర్శిగా వల్లపు రవి, కోశాధికారిగా వేల్పుల క్రాంతి, సలహాదారులుగా శంకర బోయిన కార్తిక్, తొర్రూరు మండలాధ్యక్షులుగా గద్దల శివ, ఉపాధ్యక్షులుగా బొమ్మగాని మనోజ్, పొద్దిల మధు, కోశాధికారిగా ఈనెపల్లి సందీప్, ప్రధాన కార్యదర్శిగా మంగళపల్లి సాగర్, సలహాదారులుగా అల్లి సాగర్, దంతాలపల్లి మండలాధ్యక్షులుగా ధర్మారపు మహేందర్, నెల్లికుదురు మండలాధ్యక్షులుగా ఇల్లందుల మధు, వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా జాటోతు తరుణ్, సన్నూర్ అధ్యక్షులుగా ఎస్కే అజీమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పందుల యాకన్న మాట్లాడుతూ ప్రభాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సినిమా రంగాన్ని ఆదరించాలని కోరారు.



బీఆర్ఎస్ కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు మాళోత్ రమేష్‌ను ఆదివారం స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దాడులకు భయపడవద్దని వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించాలని సూచించారు. దాడిలో గాయపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. పరామర్శించిన వారిలో గార్ల, బయ్యారం మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, తాతా గణేష్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్, మండల నాయకులు గణేష్, వినోద్, శివాజీ, జాంబ నాయక్, పడిత్య, బీరవెల్లి లక్ష్మారెడ్డి, మీగడ శ్రీనివాస్, రవీందర్, చంటి, దేవేందర్, నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, యం.బన్సీలాల్ తదితరులు ఉన్నారు.

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు గెలుపు

నవతెలంగాణ-గార్ల

పోలీసులు, జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని కలిగించడానికే క్రికెట్ మ్యాచ్ నిర్వహించినట్లు గార్ల-బయ్యారం సిఐ బాబురావు అన్నారు. మండల పరిధిలోని మర్రిగూడెంలోని వేంకటేశ్వర స్వామి మినీ స్టేడియంలో పోలీసులు-జర్నలిస్టుల మధ్య ఆదివారం నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో పోలీసు క్రికెట్ జట్టు 43 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫీని అందుకున్నారు. తొలుత బయ్యారం-గార్ల ప్రెస్ క్లబ్ జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో గార్ల ప్రెస్‌క్లబ్ జట్టు 30 పరుగుల తేడాతో విజయం సాధించారు. ఈ క్రీడా పోటీలలో గార్ల, బయ్యారం ఎస్సైలు బానోత్ వెంకన్న, ఉపేందర్, ప్రెస్, పోలీసు జట్టు సభ్యులు కొండల్ రావు, వెంకట్, రాము, సురేందర్, క్రిష్ణ, ఉపేందర్, శ్రీకాంత్, శాంతి కుమార్, నరసింహారావు, శంకర్, జాన్‌ఖాన్, సోమయ్య, ప్రకాశ్, శ్రీనివాసరావు, తరుణ్, శ్రీనివాస్, రమేష్, శ్యామ్, మంగిలాల్, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల విలేకరి కర్రే వీరయ్య కూతురు ప్రియాంక వివాహం శ్రీకాంత్‌తో ఆదివారం ఎస్ఎంఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటుగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, బోయిని రాజు, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, మొటే వీరాస్వామి, ఎండీ ఆజాం, ఎండీ రియాజ్, ఎండీ అక్బర్, బెల్లంకొండ ప్రణయ్, కేమిడి శ్రీశైలం, జహింగిర్ తదితరులు ఉన్నారు.

వ్యవసాయ కార్మికుల హామీలను అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం
- జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కార్మికులకు, ఉపాధి హామీ కూలీల సమగ్ర అభివృద్ధికై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధి పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలనే ఆలోచనను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం రోజున వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల ప్రచారంలో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రెక్కల కష్టంపై ఆధారపడిన నిరుపేదలైన వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి12 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తామని వాగ్దానం చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఇల్లు లేని ఇట్లు లేని అనేకమంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని, వారిని గుర్తించి 125 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. సంవత్సరానికి ఉపాధిలో 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, 57 సంవత్సరాల నుండి కార్మికులకు పెన్షన్ 4000 రూపాయలు, బీమా సౌకర్యం, రేషన్ కార్డులతో పాటు హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలుకు శ్రీకారం చుట్టాలని కోరారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని ఆలోచించడం సరైంది కాదని వెంటనే అలాంటి ఆలోచనలు విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, ఎండి యాకూబ్, చేపూరి గణేష్ పాల్గొన్నారు.



పంబారట్టుకు ఝాన్సీ, ఎమ్మెల్యే యశస్వినిలకు ఆహ్వానం



- ఆహ్వానించిన హరి హర క్షేత్రం కమిటీ

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని కేవీబీ నగర్‌లో ఉన్న హరి హర క్షేత్రం అయ్యప్ప దేవాలయంలో ఈ నెల 26న మండల పూజోత్సవం సందర్భంగా నిర్వహించనున్న పంబారట్టు కార్యక్రమానికి ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలను ఆహ్వానించారు. ఆదివారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిని ఆలయ కమిటీ శాలువా, బొకెలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారం ప్రసాద్ మాట్లాడుతూ పదునెట్టాంబాడి కూడిన హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆలయం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద చెరువు వద్ద పంబారాట్టు నిర్వహిస్తున్నామని, మండల పూజోత్సవం సందర్భంగా నిర్వహించే శోభాయాత్ర, పంబారట్టు, స్వామివారికి అభిషేకములు అనంతరం దేవాలయం వద్ద స్వాములకు, భక్తులకు మహా అన్నదానం, రాత్రి పడిపూజ కార్యక్రమం అల్పాహారం జరుగుతాయని, నూతనంగా ఎన్నికైన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీలను కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కాంతాల సోమిరెడ్డి, వల్లపు మధు, ఇమ్మడి రాంబాబు, బిజ్జాల సంపత్, బిజ్జాల శ్రీనివాస్, కొనతం పరమేష్, నూనె మోహన్ రావు, గుండు సతీష్, బట్టి కమల్, రేగురి వెంకన్న, పాండవుల ఏకాంబరం, ఆలయ పూజారి మధు శర్మ తదితరులు పాల్గొన్నారు.

తూ... తూ... మంత్రంగా సోషల్ ఆడిట్ గ్రామ సభలు..!





- డప్పు చాటింపు, మైకు ప్రచారం లేదు..?

నవతెలంగాణ-మరిపెడ

తూ...తూ... మంత్రంగా సోషల్ ఆడిట్ గ్రామసభలు జరుగుతున్నాయి. మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13 విడత పనుల సామాజిక తనిఖీ గ్రామ సభలు ఆదివారం ఎల్లంపేట, దంటకుంటతండ, నీలుకుర్తి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సభలకు గ్రామ సర్పంచులు అధ్యక్షత వహించగా. గత మూడు సంవత్సరాల నివేదికను గ్రామసభలో ఆ గ్రామ డిఆర్పీలు ప్రవేశపెట్టి ప్రగతి నివేధికలను చదివి వినిపించారు. అయితే ఈ గ్రామ సభకు ఉపాధి కూలీలు ఎక్కడ కూడా పెద్దగా హాజరు కాకపోవడంపై ఉపాధి కూలీలు విచారకరం వ్యక్తం చేశారు. మాకు తెలియకుండా వందరోజుల పని సభలు ఎప్పుడు పెట్టారని ఒకరినొకరు ఉపాధి కూలీలు ప్రశ్నించుకుంటున్న వైనం మండలంలో నెలకొంది. వాస్తవానికి ఒకరోజు ముందు సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహిస్తున్నామని మైక్‌లో గానీ, డప్పు చాటింపు చేయాలి కానీ ఎక్కడ కూడా అలాంటి ప్రచారం చేయలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం బిల్లుల చెల్లింపుల్లో తప్పులు దొర్లడం, మస్టర్లు ఒకరికి వేసి మరొకరికి బిల్లులు చెల్లించడం, పని చేసిన వారికి బిల్లులు చెల్లించకపోవడం, చేయని వారికి బిల్లులు చెల్లించడం, చనిపోయిన వారి పేరుతో డబ్బులు జమ అయినట్లు, ఆధారు కార్డు లింకు కాకపోవడం వల్ల ఒకే పేరుతో ఉన్న ఖాతాలో డబ్బులు జమకావడం, బిల్లులు చెల్లింపుల్లో నిబంధనలను పాటించకుండా పారదర్శక లోపించినట్లు తెలుస్తుంది. ఎక్కువ మొత్తంలో బిల్లులు చెల్లి చడం, మస్టర్‌లో కూలీల సంతకాలు లేకున్న డబ్బు జమకావడం వంటివి జరిగినట్లు డిఆర్పీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి పనులను అధికారులు కల్పించలేకపోతున్నారని ఆయా గ్రామ సభలకు హాజరైన ఉపాధి కూలీలు ఆరోపించారు. మండల స్థాయి అధికారులు ఉపాధి పనులు కల్పించడంలో వారికి అవగాహన పెంపొందించడంలో పర్యవేక్షణ లోపించిందని కొందరు ఉపాధి కూలీలు పేర్కొంటున్నారు. ఫేక్ ఐడిలతో మస్టర్లపై సంతకాలు పెట్టి డబ్బులు డ్రా చేస్తున్నట్లు పలువురు యువకులు సభలో ఆరోపించారు. ఉపాధి పనులలో 52 రకాల పనులు చేయించవలసి ఉండగా కేవలం పది రకాల పనులు మాత్రమే కూలీలకు చూపుతున్నట్లు సోషల్ ఆడిట్ అధికారుల ముందు పలువురు ఉపాధి కూలీలు మొరపెట్టుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు సమ్మెలో ఉండగా కార్యదర్శులు, సర్పంచులు కలిసి చేసిన పనులలో అవక తవ్వకాలు జరిగినట్లు విమర్శలు వచ్చాయి. టిఏలు బిల్లుల చెల్లింపుల్లో ఎదురైన సమస్యలను డిఆర్పీల ముందు అభ్యంతరాలను తెలిపారు.

ఈ గ్రామ సభలో సర్పంచులు తాళ్లపల్లి శ్రీనివాస్, గూగులోత్ భరత్ కుమార్, గుడిపూడి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు రాము, విజయ కుమారి, డిఆర్పీలు రాజు, సుధాకర్, నరేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్లు మైసయ్య, ఉప్పలయ్య, సోమ్లా నాయిక్, తదితరులు పాల్గొన్నారు.

భూ తగాదాలతో తండ్రిని చంపిన తనయుడు

- సిరిసన్నగూడెంలో విషాదం



నవతెలంగాణ-పాలకుర్తి

భూ తగాదాలతో తండ్రిని తనయుడు చంపిన సంఘటన ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని సిరిసన్న గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిరీసన్న గూడెం గ్రామానికి చెందిన గాయాల వెంకటయ్య (65) దంపతులకు నలుగురు సంతానంలో ముగ్గురు ఆడపిల్లలతో పాటు ఒక కుమారుడు ఉన్నాడని తెలిపారు. తనకున్న ఆరు ఎకరాల భూమిలో కుమార్తెల వివాహం సందర్భంగా కట్న కానుకల కింద వెంకటయ్య పెద్ద కుమార్తెకు 20 గుంటలు, చిన్న కుమార్తెకు ఎకరం భూమి రిజిస్ట్రేషన్ చేయించాడని తెలిపారు. కట్నాలు ఇచ్చి భూమి ఎందుకు రిజిస్ట్రేషన్ చేశావని మృతుడి కుమారుడు నరసింహులు గత కొంతకాలంగా తండ్రితో గొడవ పడుతున్నాడని అన్నారు. గత మూడు నెలల క్రితం భూ తగాదాలపై పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. పోలీస్‌స్టేషన్‌లో కేసు ఉన్నప్పటికీ గత 15 రోజులుగా నిత్యం గొడవలకు నరసింహులు పాల్పడుతున్నాడని అన్నారు. వెంకటయ్య కుమార్తెలకు ఇచ్చిన భూమిలో నారుమడి దున్నించాడని ఇదే అదునుగా చూసిన నరసింహులు ఆదివారం తండ్రితో గొడవ పెట్టుకొని కర్రలతో వెంకటయ్యను తలపై చితక బాధడంతో తీవ్ర గాయాలైన వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. హత్యపై ఎస్సై తాళ్ల శ్రీకాంత్‌ను వివరణ కోరగా ఏలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

అయ్యప్ప స్వామి భక్తుల మృతి బాధాకరం

- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు సుబ్బయ్య నాయుడు, నర్రా సాంబయ్య, రాజులు శబరిమలై దర్శనానికి వెళ్లి వస్తుండగా తమిళనాడు తేని జిల్లాలో డివైడర్‌కు ఢీకొని ముగ్గురు స్వాములు మృతి చెందడం పట్ల పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మృతి దేహాలను స్వగ్రామం చేర్చే విధంగా తగు చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అక్కడి కలెక్టర్‌తో మాట్లాడారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి సీతక్క తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని రామకష్టాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌తో మృతి చెందిన ఎరుకల వినయ్ మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి అంతిమ యాత్రలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నడికూడ మండల కేంద్రంలో ఇటీవలే మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు రావుల పెద్ద సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో సర్పంచులు తిప్పర్తి సాంబశివరెడ్డి, ఊర రవీందర్రావు, పెండ్లి రాజు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో సండే సందడి

- భారీగా తరలివచ్చిన పాఠశాలల విద్యార్థులు



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం సందర్భంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు సందడి చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వాహనాల్లో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కాకతీయుల ఆలయాల విశిష్టతను వారి చరిత్రను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు.

మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు

- బాధిత కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి అన్ని తానై వైద్యులతో మెరుగైన వైద్యం అందించేలా కృషి చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల,శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు హైదరబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో మంథని మండలంలోని గుంజపడుగు గ్రామనికి చెందిన గుర్రం సతీష్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద నుండి పడిపోగా కుటుంబ సభ్యులు శ్రీధర్ బాబు తెలియజేశారు. కాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్‌లో జాయిన్ చేయించి వైద్యులతో మెరుగైన వైద్యం అందించేలా కృషి చేసిన దుద్దిళ్లకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సతీష్ హాస్పిటల్ నుండి క్షేమంగా డిశ్చార్జి కాగా అంబులెన్స్ ఏర్పాటు చేసి క్షేమంగా ఇంటికి చేరేలా చూసారని తెలిపారు.



ఉద్యోగ పెన్షనర్లను సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

పెన్షనర్స్ డే సందర్భంగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఉద్యోగ పెన్షన్లను సన్మానించారు. పెన్షనర్ల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పెంచినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి, రిటైర్డ్ ఉద్యోగులు సంఘం దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కరుణాకర్‌రావు, ఉపాధ్యక్షులు ఉగ్గిలి ఉమా మహేశ్వరరావు, వరుణ కుమారి, సాగి నీరజ, శ్రీ చాంద్ పాషా, ముత్తిలింగం, లను సన్మానించారు.



ఎమ్మెల్యే గండ్రను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు లింగంపల్లి వేణుగోపాల్ రావు. లింగంపల్లి వెంకటేశ్వరరావ కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధారం గ్రామానికి చెందిన ఎమ్మెల్యే గండ్రను ఇదే గ్రామానికి చెందిన లింగంపల్లి వేణుగోపాలరావు, వెంకటేశ్వరరావు, క్యాంప్ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా క్యాంప్ ఆఫీసులో పూజలు చేసి క్యాంప్ ఆఫీసులో ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే గండ్రను శాలువాలతో సన్మానించారు.



ఎమ్మెల్యే జీఎస్సార్‌కు శుభాకాంక్షలు : అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-గణపురం

జయశంకర్ జిల్లా భూపాలపల్లి నియోజకవర్గ పరిధి గణపురం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి భక్తులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే సత్యనారాయణరావును కలిసిన మారేపల్లి మల్లేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని మొదటిసారి భూపాలపల్లి నియోజకవర్గంలోకి వచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును ఆదివారం సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లేష్ వెంట సీపీఐఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు ఆకునూరు జగన్ పాల్గొన్నారు.

కాగడా గుర్తును గుండెల్లో పెట్టుకున్న కార్మికులు : బీఎంఎస్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి కార్మికులు సింగరేణి కోల్ మైన్స్ కార్మికసంఘ్(బీఎంఎస్) ఎన్నికల గుర్తు అయిన కాగడాను గుండెల్లో పెట్టుకుంటున్నారని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న సింగరేణిలో 7వ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతుంటే టీబీజీకేఎస్, ఐఎన్టీయూసీ అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నాయని అన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి యధావిధిగా జరగాల్సిన సింగరేణి ఎన్నికలపై రాజకీయ నాయకుల జోక్యం మితిమీరిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో విస్తరించిన సింగరేణి ఏ ఒక్క ఎమ్మెల్యే ని కూడా బీఆర్ఎస్ గెలిపించుకోలేకపోయిందని, అదే పరిస్థితి టీబీజీకేఎస్‌కి కూడా పునరావృతం అవుతుందని తెలిపారు. బీఎంఎస్ సహచర సంఘమైన ఐఎన్‌టీయుసి కాంగ్రెస్ పార్టీ జోక్యాన్ని సింగరేణి ఎన్నికలలో లేకుండా చూడాలని హితవు పలికారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అంద రిపై ఉందన్నారు. 27న ఎన్నికలలో బీఎమ్ఎస్‌ను అఖండ మెజారి టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బ్రాంచ్ నాయకులు వి సుజేందర్, పంద్రాల మల్లేష్, శ్రీనివాస్, కార్తీక్, రమేష్, దామోదర్, లక్ష్మణ్, స్వామి, రాజ్ కుమార్, రాజు, సాగర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



మేడారం పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

- పర్యావరణ అనుకూలంగా, ప్లాస్టిక్ ఫ్రీగా మేడారం జాతర
- జనవరి నెల 20 నాటికి మేడారం పనులన్నీ పూర్తి చేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క



నవతెలంగాణ - ములుగు

మూడురోజుల్లోనే దాదాపు కోటిన్నర భక్తులు సందర్శించుకునే సమ్మక్క-సారలమ్మ మేడారం జాతరను ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మేడారం పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 2024 ఫిబ్రవరి 21, 22., 23, 24 తేదీల్లో నిర్వహించనున్న మేడారం జాతర పనుల పురోగతిపై ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, నేషనల్ హైవేస్, అటవీశాఖ, గిరిజన శాఖ, తదితరశాఖ అధికారులతో మేడారంలోని ఐటీడీఏ గెస్ట్ హౌస్ లో సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం జాతర ఏర్పాట్ల గురించి మంత్రికి వివరించారు. మేడారం జాతరకు ప్రాముఖ్యత పెరుగుతున్న నేపథ్యంలో భక్తుల తాకిడి జనవరి చివరి వారం నుంచే మొదలవుతున్నందున, మేడారం జాతర పనులన్ని జనవరి 20 నాటికి పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. నిధులను అవసరమైన చోట వినియోగించి, పైసా కూడా వృధా కారాదని, నాణ్యతలో రాజీ వద్దని తెలిపారు. ములుగు జిల్లా ప్రధానంగా వ్యవసాయం పై ఉండడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రభుత్వం రైతులకు అందించే ప్రతి పథకం లబ్దిదారులకు చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు రవాణా విషయంలో ఇబ్బందులు ఉండకుండా రోడ్లను వేయడానికి, మరమ్మత్తుల చేయడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మేడారంలో భక్తులకు పార్కింగ్ విషయంలోనూ, వసతుల కల్పనల్లోనూ ఎలాంటి కొరత ఉండకుండా ఏర్పాటు చేయడంలో అటవీ శాఖ అనుమతులు సానుకూలంగా స్పందించాల న్నారు. గిరిజనులకు సంబంధించిన మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర అని, ఇందులో గిరిజనుల సంప్రదాయాలను చాటి చెప్పేవిధంగా జాతరలో ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసుశాఖ నుండి జాతరలో ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందో బస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతతో మేడారం జాతరను ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తెలంగాణ సంప్రదాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్థిక మాంద్యం ఉన్నా.. ఈసారి మేడారం జాతరకు రూ.75 కోట్లు ఇవ్వడం పట ధన్యవాదాలు తెలిపారు. ఈసారి జాతరకు వచ్చే భక్తుల వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ కోసం నిధులు ఖర్చు చేయనున్నామని అన్నారు. మొత్తంగా ఈసారి మేడారం జాతరకు వచ్చే భక్తులు అమ్మవార్లను సంతృప్తిగా సందర్శిం చుకునే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ మాలోతు కవిత, జెడ్పీ చైర్మన్ నాగజ్యోతి, ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ శ్రీజా, అదనపు కలెక్టర్ డి వేణు గోపాల్, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, మేడారం ప్రధాన పూజారి జగ్గారావు, ప్రజా ప్రతినిధులు, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ -తాడ్వాయి

మంత్రి అయిన తరువాత డాక్టర్ సీతక్క మొదటి సారిగా వివిధ శాఖల అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం మేడారం వనదేవతలకు మొక్కులు చెల్లించారు. ముందుగా ములుగు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సీతక్క అభిమానులు, మేధావులు తదితరులు తండోపతండలుగా కదిలి రాగా మేడారం గద్దెల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఎండోమెంట్ అధికారులు, పూజార్లు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నిలువెత్తు బంగారం (బెల్లం) 85 కేజీలు తులాభారం వేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

సీతక్కకు వెల్లువెత్తిన అభినందనలు



మేడారంలోని సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన మంత్రి సీతక్కకు అధికారులు వివిధ గ్రామాల ప్రజలు తండలుగా కదిలి వచ్చి శాలువాలు కప్పి బొకేలు సమర్పించి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. మంత్రి సీతక్క మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రజలు నాయకులు కూడా అభినందనలు తెలిపారు.

బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

ములుగు జిల్లా మేడారం వనదేవతల దర్శనానికి అధికారులతో రివ్యూ మీటింగ్ కు





వస్తున్న సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏజెన్సీ లోని రోడ్లు ముమ్మర తనిఖీ చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) శ్రీజ, ఓఎస్‌డి అశోక్, డీఎఫ్ఓ, తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజానీకానికి మంత్రి సీతక్క అభివాదం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో మండల ప్రజానీకానికి మంత్రి సీతక్క అభివాదం చేశారు. ఆదివారం మేడారం రివ్యూ కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క తొలిసారి పస్రాలో కాసేపు ఆగి ప్రజలతో మాట్లాడారు. ముందుగా అందరికీ అభివాదం తెలిపి మాట్లాడారు. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను అంటే అదంతా నా కుటుంబ సభ్యులు నియోజకవర్గ ప్రజలే కారణమని అన్నారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ, రుద్రేశ్వర స్వామి, అల్లా, ఏసుప్రభు, సేవాలాల్ అందరి ఆశీర్వాదం మరియు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఈ విజయం సాధించామని అన్నారు. అభివద్ధి అంటే గజ్వేల్ సిద్ధిపేట సిరిసిల్ల మాత్రమే కాదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో అభివద్ధి అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. గతంలో క్లిష్ట పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజానీకానికి సేవలు చేసిన నాకు



దేవుడి దయ వల్ల పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రజల కొరకు సేవలు చేసే భాగ్యం కలిగిందని ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ప్రజల మన్నలను పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లప్పడూ అందుబాటులో ఉంటా...

- ప్రతి బుధవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తాం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- భూపాలపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-భూపాలపల్లి

తనను ఆదరించి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ ఆపద వచ్చినా స్వయంగా వచ్చి నన్ను కలవొచ్చని వారి సమస్య వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం రోజునే పెద్ద ఎత్తున ప్రజలు ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలు చెప్పుకోవడానికి వందలాది మంది రావడం జరిగింది. నియోజకవర్గ ప్రజల వినతులను స్వయంగా తీసుకొని, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో మాట్లాడారు. క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో భాగంగా మధ్యాహ్నం అయ్యప్పస్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా, ప్రభుత్వ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా కొంతమంది పెన్షనర్లను శాలువాలు కప్పి సన్మానం ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. వచ్చే నెల ప్రతీ బుధవారం క్యాంప్ ఆఫీస్ లో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, నాయకులు సాంబమూర్తి, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కమిటీ ఏర్పాటు

- జిల్లా అధ్యక్షులుగా పెట్టెం రాజు, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల కృష్ణ

నవతెలంగాణ - ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ఆర్సి) నేషనల్ చైర్మన్ స్వప్న ఎం ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గ సమావేశం పట్టణంలోని సన్రైజర్స్ స్కూల్ సమావేశ మందిరంలో ఆది వారం నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, గౌరవ అతిథిగా రాష్ట్ర ఈసీ సభ్యులు తోట రాజయ్య హాజరై ములుగు జిల్లా కమిటీని ప్రకటించారు. స్టేట్ ఈసీ సభ్యులుగా కుంట ఏడుకొండలు, డాక్టర్ పోరిక రవీందర్, మొగిలి వేణురెడ్డి, అక్కపెల్లి అరవింద్ (సోషల్ మీడియా)ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులుగా పెట్టేం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేల్పుల కృష్ణ జిల్లా ఉపాధ్య క్షులుగా గాదె శ్రీనివాస చారి, బొచ్చు రాజేందర్, మల్యాల మనోహర్, సంయుక్త కార్యదర్శులు కూరాకుల బాలకృష్ణ, డాక్టర్ ఓంకారం సుధాకర్, అధికార ప్రతినిధి క్రిస్టియన్ దాస్, ములుగు పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొడిపాక రవి, బలుగూరు జనార్ధన్, ములుగు మండల అ ధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బలుగూరు సంజీ వయ్య మొండయ్య యాదవ్ తోపాటు వెంకటాపూర్, గోవిందరావుపేట, మల్లంపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ప్రకటించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ భద్రయ్య మాట్లా డుతూ.. జిల్లా లోని అన్ని కమిటీలను పూర్తి చేయాలనానరు. రాష్ట్ర ఈసీ సభ్యులు తోట



రాజయ్య మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావు లేని సమాజం కోసం సంస్థ కృషి చేస్తుందన్నారు. సభ్యులు హరికృష్ణ మాట్లాడుతూ అన్ని జిల్లా కమిటీల ని యామకం తర్వాత కార్యాచరణ ప్రణాళికను ప్రక టిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు గా కోస్టల్ కంపెనీ ఎండి రమేష్, ఎస్సీ కార్పొరేషన్ సూపరిండెంట్ మడుగూరి నాగేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు పడమటింటి నగేష్ తదితరులు హాజరై నూతన సభ్యులను అభినందించారు.



ఈ నెల 19న ఉపాధిహామీ ప్రజావేదిక

- అక్రమాలు బయట పడేనా.?
- పెండింగ్ కూలి డబ్బులు చెల్లించాలి : ఉపాధి కూలీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఉపాధి హామీ ఏపీఓ హరీష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని సోషల్ ఆడిట్ సిఆర్పీల,ఎస్ఆర్పీల టీం సభ్యులు వారం రోజులపాటు పని ప్రదేశాల్లో,ఇంటింటా కూలీల వద్దకు వెళ్లి చేసిన సోషల్ ఆడిట్ నివేదికలకు సామాజిక తనిఖీ బందం ముందు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు.మండలంలోని 15 గ్రామాల్లో 1-4-2022 నుంచి 31-3-2023 ఆర్థిక సంవత్సరంలో రూ.4.60 కోట్లకు సంబంధించిన అడవుల్లో కంధకాలు, కాల్వలు తదితర పనులు జరిగినట్లుగా తెలిపారు. అయితే మండలంలో చాలామంది కూలీలు పెండింగ్ కూలీ డబ్బులు రావాలని తెలుపుతున్నప్పటికి అధికారులు మాత్రం వందశాతం కూలీల డబ్బులు చెల్లించినట్లుగా తెలువుతున్నారు. అలాగే జరిగిన ఉపాది పనుల్లో అవకతవకలు జరిగినట్లుగా తెలుస్తోంది. సామాజిక తనిఖీ వేదికలో పూర్తి వివరాలు తెలియనున్నాయి. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, కూలీలు సకాలంలో హాజరు కావాలని ఏపీఓ కోరారు.

ఆర్టీసీ బస్సుల కోసం మహిళల పడిగాపులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణం అధికమైంది. ఆర్టీసీ బస్సుల్లో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులు సకాలంలో లేకపోవడంతో ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ పడిగాపులు కాస్తున్నారు. హనుమకొండకు సరైన బస్సులు లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. గంటల తరబడి వేచి చూసిన తర్వాత బస్సులు రాకపోవడంతో మ్యాజిక్‌లు, ప్రైవేటు వాహనాల్లో తరలివెళ్లారు. ఉచిత ప్రయాణం కావడంతో అనేక మంది మహిళలు వివిధ పనులపై వరంగల్, హనుమకొండ ఇతర ప్రాంతాలకు తరలిపోవడం జరుగుతుంది. అంతేకాకుండా ఏ బస్సు వచ్చిన మహిళలే అధికంగా ఉండడం గమనార్హం. బస్సు ఎక్కే క్రమంలో కూడా రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. బస్సు సర్వీసులు మరిన్ని పెంచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని మహిళలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

కాళేశ్వరంను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఆదివారం భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ దర్శించుకు న్నారు. ముందుగా స్వామి వారికీ అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-గణపురం



మండలంలోని నగురంపల్లి గ్రామానికి చెందిన పోశం ఐలమల్లు బుద్ధారం గ్రామానికి చెందిన ఎండి సిద్ధిక్ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆదివారం వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ పరామర్శించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సర్పంచులు ఆలూరి కుమార్, గండ్ర ఆగమరావు, ఎంపీటీసీ లావణ్య కుమార్, నాయకులు వంగ రవి ,తోట్ల కుమార్, మొర్రి నాగరాజు, ఎండి జాఫర్, అజ్మత్ తదితరులు ఉన్నారు.

ఏన్కపల్లిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం, ఎనకపల్లి గ్రామంలో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పాల్గొని దైవ వర్తమానం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిట్టల చెంద్రమౌలి, జాగరి శివకుమార్, అనుముల స్వామి మరియు గ్రామ పెద్దలు స్థానిక విశ్వాసులు, గ్రామ సభ్యులు, జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

దర్శన పూజ సమయంలో మార్పులు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం దర్శన పూజా సమయాలలో మార్పులు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి మహేష్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ కాళేశ్వర ముక్తే శ్వర స్వామి దేవస్థానానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు మధ్యాహ్నం ద్వారబంధనం సమయం వరకు పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకోలేక పోతున్నారని అన్నారు. భక్తుల సౌకర్యార్థం తాత్కాలికంగా 17-12-2023 నుండి ఉదయం 6:30 గంటల నుండి 2-00 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4:30 గంటల నుండి 6:30 గంటల వరకు దర్శనాలు, పూజలు చేసుకొనుటకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యంను వినియోగించుకోవాలని తెలిపారు